నమస్తే తెలంగాణ
# నిపుణ
Guide to Excellence
08.
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
nipuna
Every Wednesday Free Supplement
22 జనవరి 2025
పేజీలు 8

### సేంద్రీయ మత్స్య క్లస్టర్

దేశంలో తొలిసారి సేంద్రీయ మత్స్య క్లస్టర్‌ను సిక్కింలోని సొరెంగ్ జిల్లాలో ప్రారంభించారు. మత్స్య పరిశ్రమను ప్రోత్సహించేందుకు ఇది ఉద్దేశించింది. రసాయన రహిత చేపల పెంపకాన్ని ఇందులో చేపట్టనున్నారు.

## అంతర్జాతీయం

**యునిసెఫ్**

- వివిధ సందర్భాల్లో కాల్పుల వల్ల 2024లో అఫ్గానిస్థాన్‌లో 500 మంది చిన్నారులు ప్రాణాలు కోల్పోయారని యునిసెఫ్ నివేదిక ఇచ్చింది.

**ప్రపంచ బ్యాంక్**




- 2024లో రెమిటెన్స్‌లు పొందిన దేశాల్లో భారత్ అగ్రస్థానంలో ఉందని ప్రపంచ బ్యాంక్ నివేదిక ఇచ్చింది. వీటి విలువ 129.1 బిలియన్ డాలర్లు ఉంటుందని వెల్లడించింది. మొత్తం రెమిటెన్స్‌లో 14.3% వాటా ఉంటుందని తెలిపింది. భారత్ తర్వాత అత్యధిక రెమిటెన్స్‌లు పొందిన దేశాలు వరుసగా మెక్సికో, చైనా నిలిచాయి.

**అంతర్జాతీయ సౌర కూటమి**

- సౌర శక్తి ప్రాజెక్ట్‌ల కోసం గ్లోబల్ ఎనర్జీ అలయన్స్ ఫర్ పీపుల్ అండ్ ప్లానెట్, అంతర్జాతీయ సౌర కూటమి సంస్థలు ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. 100 మిలియన్ డాలర్ల నిధిని ఏర్పాటు చేశాయి. సౌర శక్తి ప్రాజెక్ట్‌లకు ఆర్థిక సాయం చేస్తాయి. రాక్‌ఫెల్లర్ ఫౌండేషన్, ఐకియా ఫౌండేషన్, బెజోస్ ఎర్త్ ఎండ్ సంయుక్తంగా గ్లోబల్ ఎనర్జీ అలయన్స్ ఫర్ పీపుల్ అండ్ ప్లానెట్‌ను ఏర్పాటు చేశాయి.

**ఇండోనేషియా**

- ఈ ఏడాది జనవరి 26 గణతంత్ర వేడుకలకు ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోబో సుమియాంటో ముఖ్య అథితిగా రానున్నారు. 1950లో నిర్వహించిన తొలి గణతంత్ర వేడులకు కూడా నాటి ఇండోనేషియా అధ్యక్షుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

**అమెరికా**

- సోనోబుయోస్ ఉత్పత్తికి భారత్, అమెరికా పరస్పరం సహకరించుకొనేందుకు అంగీకరించాయి. భారత నావికా దళానికి ఇవి ప్రయోజనకరం. జలాంతర్గాములను ట్రాక్ చేసేందుకు హైఎండ్ సాంకేతికతను ఇందులో వినియోగిస్తున్నారు.

**ఈక్వెడార్**

- సాయుధ పోరు అధికం కావడంతో ఈక్వెడార్‌లో 60 రోజుల పాటు అమలయ్యేలా అత్యవసర పరిస్థితి విధించారు. దాదాపు 7 ప్రావిన్సుల పరిధిలో ఈ అత్యవసర పరిస్థితి ఉంది.

**బ్రిక్స్**

- బ్రిక్స్ కూటమిలో ఇండోనేషియా అధికారికంగా చేరింది. ఇందులో భారత్, రష్యా, చైనా, బ్రెజిల్, దక్షిణాఫ్రికాతో సహా ఇప్పటికే ఈజిప్ట్, ఇథియోపియా, యూఏఈ, సౌదీ అరేబియా ఇందులో సభ్యత్వాన్ని కలిగి ఉన్నాయి.




## జాతీయం

**ప్రవాస భారతీయ సమావేశం**

- 'వికసిత భారతదేశంలో భారత సంతతి వ్యక్తుల పాత్ర' అనే ఇతివృత్తంతో 18వ ప్రవాస భారతీయ సమావేశం జనవరి 9 నుంచి 11 వరకు




కొనసాగింది. ఒడిశాలోని భువనేశ్వర్‌లో ఈ వేడుక జరిగింది. ట్రినిడాడ్-టొబాగో అధ్యక్షురాలు క్రిస్టిన్ కార్ల కాంగలూ దీనికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆమెకు ప్రవాస భారతీయ సమ్మాన్ అవార్డ్‌ను అందజేశారు.

**పెరిగిన తీర రేఖ**

- భారతదేశ తీర రేఖ పొడవు 7516 కిలోమీటర్ల నుంచి 11,098 కిలోమీటర్ల వరకు పెరిగిందని జాతీయ తీర భద్రత సమన్వయకర్త పేర్కొన్నారు. 53 సంవత్సరాల వ్యవధిలో ఈ మార్పు కనిపించినట్లు వెల్లడించారు. కొత్త సాంకేతికతను వినియోగించి ఈ గణన చేపట్టారు. అగాథాలు, ఈశ్చురీలను కూడా గణించారు.

**ఈ-శ్రమ్ పోర్టల్**

- అసంఘటిత రంగ కార్మికులతో పాటు ఇతరులకు ఉపయోగపడే ఈ-శ్రమ్ పోర్టల్‌ను 22 భాషల్లోకి కేంద్రం అందుబాటులోకి తెచ్చింది. భాసిని అనే వెబ్ పోర్టల్ ఆధారితమైంది ఇది.

**నగదు రహిత చికిత్స**

- రోడ్డు ప్రమాదాల్లో గాయాల పాలైన వాళ్లకు నగదు రహిత చికిత్సను మార్చి 2025 నాటికి దేశం మొత్తానికి విస్తరించనున్నారు. ఈ మేరకు కేంద్ర ఉపరితల రవాణా శాఖ మంత్రి ప్రకటన చేశారు. రోడ్డు ప్రమాదాల్లో గాయాల పాలైన వాళ్లకు రూ. 1.5 లక్షల నగదు రహిత చికిత్సను అందించనున్నారు. ప్రస్తుతం ఈ పథకం అసోం, చండీగఢ్, పంజాబ్, ఉత్తరాఖండ్, పుదుచ్చేరి, హర్యానా రాష్ట్రాల్లో అమలు చేస్తున్నారు.

**గ్రామీణ భారత మహోత్సవం**



- గ్రామీణ భారత మహోత్సవాన్ని ప్రధాని మోదీ జనవరి 4న ప్రారంభించారు. ఈ ఏడాది ఇతివృత్తం 'వికసిత్ భారతానికి గ్రామీణ భారతాన్ని పునర్ నిర్మించడం'. న్యూఢిల్లీలో ఈ ఉత్సవం జరిగింది. జనవరి 9 వరకు కొనసాగింది. ఈ వేడుక నినాదం 'గ్రామాలు అభివృద్ధి సాధిస్తే.. దేశం అభివృద్ధి సాధిస్తుంది'.

**భారత్ పోల్**

- భారత్‌పోల్ (బీహెచ్ఏఆర్ఏటీపోల్) అనే పోర్టల్‌ను కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రారంభించారు. ఇంటర్‌పోల్ తరహాలో ఇది పనిచేస్తుంది. ఇంటర్‌పోల్ తరహాలోనే వివిధ నోటీసులను ఇది జారీ చేస్తుంది.

## రోజులు-ప్రాధాన్యం

**జనవరి 10**

- ప్రపంచ హిందీ దినోత్సవాన్ని ఏటా జనవరి 10న నిర్వహిస్తారు. ఈ ఏడాది ఇతివృత్తం 'ప్రపంచ సాంస్కృతిక గౌరవం-ఏకత్వం'.

**జనవరి 6**

- యుద్ధం మూలంగా అనాథలుగా మారిన పిల్లల పరిరక్షణకు ఏటా జనవరి 6న యుద్ధ అనాథల రోజుగా నిర్వహిస్తారు.

**జనవరి 5**

- ఏటా జనవరి 5న జాతీయ పక్షుల రోజు




నిర్వహిస్తారు. పక్షుల సంరక్షణ, వైవిధ్య పరిరక్షణలో వాటి పాత్రను అందరికీ తెలియజేస్తారు.

## ఆర్థికం

**జీడీపీ వృద్ధి రేటు**

- భారత జీడీపీ వృద్ధి రేటు 2024-25లో 6.4% ఉండొచ్చని గణాంక మంత్రిత్వ శాఖ పేర్కొంది. 8.2% వృద్ధి రేటు ఉండొచ్చని గతంలో అంచనా వేసింది. తాజాగా దీన్ని సవరించింది. వ్యవసాయ-అనుబంధ రంగాలు 2024-25లో 3.8% ఉంటాయని పేర్కొంది. నిర్మాణ రంగం, ఆర్థిక, రియల్ ఎస్టేట్ రంగాలు 8.6%, సేవ రంగం 7.3% తగ్గినట్లు వెల్లడించారు.

**లీడ్స్ నివేదిక**

- లాజిస్టిక్స్ ఈజ్ అక్రాస్ డిఫరెంట్ స్టేట్స్ నివేదికను కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి విడుదల చేశారు. తీర రాష్ట్రాలు, భూపరివేష్టిత రాష్ట్రాలు, ఈశాన్య రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు అని వివిధ భాగాలుగా విభజించారు. పాయింట్ల ఆధారంగా అచీవర్స్, ఫాస్ట్ మూవర్స్, అస్పైరర్స్ అనే క్యాటగిరీలుగా ర్యాంకులను ఇచ్చారు.

**తీర రాష్ట్రాలు**

- అచీవర్స్- గుజరాత్, కర్నాటక, మహారాష్ట్ర, ఒడిశా, తమిళనాడు
- ఫాస్ట్ మూవర్స్- ఆంధ్రప్రదేశ్, గోవా
- అస్పైరర్స్- కేరళ, పశ్చిమబెంగాల్

**భూపరివేష్టిత రాష్ట్రాలు**

- అచీవర్స్- హర్యానా, తెలంగాణ, ఉత్తర ప్రదేశ్, ఉత్తరాఖండ్
- ఫాస్ట్ మూవర్స్- బీహార్, హిమాచల్‌ప్రదేశ్, మధ్యప్రదేశ్, పంజాబ్, రాజస్థాన్
- అస్పైరర్స్- ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్

**ఈశాన్య రాష్ట్రాలు**

- అచీవర్స్- అసోం, అరుణాచల్ ప్రదేశ్
- ఫాస్ట్ మూవర్స్- మేఘాలయ, మిజోరం, నాగాలాండ్, సిక్కిం, త్రిపుర
- అస్పైరర్స్- మణిపూర్

**కేంద్ర పాలిత ప్రాంతాలు**

- అచీవర్స్- చండీగఢ్, ఢిల్లీ
- ఫాస్ట్ మూవర్స్- దాద్రా నగర్ హవేలీ, డామన్ డయ్యూ, జమ్మూ కశ్మీర్, లక్షద్వీప్, పుదుచ్చేరి
- అస్పైరర్స్- అండమాన్-నికోబార్, లడఖ్

## వార్తల్లో వ్యక్తులు

**నారాయణన్**

- ఇస్రో చైర్మన్‌గా నారాయణన్ నియమితులయ్యారు. జనవరి 14న ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఈ పదవిని సోమ్‌నాథ్ నిర్వర్తించారు.



**బహదూర్ సింగ్ సాగు**

- ఆసియా క్రీడల బంగారు పతక విజేత బహదూర్ సింగ్ సాగు అథ్లెటిక్స్ ఫెడరేషన్‌కు అధ్యక్షుడిగా నియమితులయ్యారు.

**జాన్ మహామా**

- ఘనా దేశానికి అధ్యక్షుడిగా మూడోసారి జాన్ మహామా బాధ్యతలు స్వీకరించారు. పశ్చిమాసియా దేశం ఘనా. దీన్ని గోల్డ్ కోస్ట్ అని కూడా పిలుస్తారు.

**టీ పాండే**

- కొత్త రెవెన్యూ కార్యదర్శిగా పాండే నియమితులయ్యారు.

**జస్టిన్ ట్రూడో**

- కెనడా ప్రధాన మంత్రి జస్టిన్ ట్రూడో తన పదవికి రాజీనామా చేశారు.

**అరుణీశ్ చావ్లా**

- డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ పబ్లిక్ అసెట్ మేనేజ్‌మెంట్‌కు కార్యదర్శిగా అరుణీశ్ చావ్లా నియమితులయ్యారు.



## తెలంగాణ

**మీ టికెట్ యాప్**

- మెట్రో రైలు, ఆర్టీసీ టికెట్లతో పాటు తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాల్లో దర్శనం, ఇతర సేవలకు సంబంధించిన టికెట్లు, పార్కులు, ఇతర పర్యాటక స్థలాల్లో ప్రవేశాలకు ఎంట్రీ టికెట్లను కొనుక్కోడానికి 'మీ టికెట్' పేరుతో యాప్‌ను అందుబాటులోకి తెచ్చారు. తెలంగాణ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ సర్వీసెస్ డెలివరీ దీన్ని రూపొందించింది. దీని ద్వారా రాష్ట్రంలోని 15 ప్రముఖ దేవాలయాలు, 129 పార్కులు, 54 బోటింగ్ ప్రదేశాలు, జూ, మ్యూజియంలు, ప్లే అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ జోన్స్‌కు సంబంధించిన టికెట్లు తీసుకోవచ్చు. యూపీఐ ద్వారా చెల్లింపులు కూడా చేయవచ్చు.

**సింగరేణికి అవార్డ్**

- పరిసరాల పరిశుభ్రత కార్యక్రమంలో సింగరేణి సంస్థకు గుర్తింపు లభించింది. కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన స్పెషల్ క్యాంపెయిన్ 4.0లో భాగంగా ఎక్కువ ప్రాంతాలను శుభ్రపరిచిన విభాగంలో సంస్థకు అవార్డ్ దక్కింది.

**వెదురు సాగు**

- మహిళా సాధికారతలో భాగంగా రాష్ట్రంలోని మహిళా స్వయం సహాయక సంఘాలతో వెదురు సాగు పథకాన్ని చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) ద్వారా దీన్ని అమలు చేస్తున్నారు. మహిళా శక్తి పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం 17 కార్యక్రమాలను అమలు చేస్తుంది. వీటితో పాటు సాగు రంగంలోనూ స్త్రీలను ప్రోత్సహించాలని భావించింది. తక్కువ శ్రమ, పర్యవేక్ష



ణతో వెదురు సాగు ఇందుకు అనుకూలంగా, లాభదాయకంగా ఉంటుందని గుర్తించింది. తొలి దశలో ఆదిలాబాద్, నాగర్‌కర్నూలు, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లి, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో దీన్ని చేపట్టేందుకు సెర్ప్ ప్రతిపాదనలు సిద్ధం చేసింది. దీని ద్వారా 75 వేల మందికి ఉపాధి కల్పిస్తారు.

**పెరిగిన మహిళా ఓటర్లు**

- తెలంగాణ రాష్ట్రంలో మహిళా ఓటర్ల సంఖ్య అధికంగా ఉంది. పురుషుల కంటే 2,26, 246 మంది మహిళా ఓటర్లు ఎక్కువగా ఉన్నారు. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం స్పెషల్ సమ్మరి రివిజన్‌ను విడుదల చేసింది. రాష్ట్రంలో శేరిలింగంపల్లిలో అత్యధికంగా ఓటర్లు ఉన్నారు. అతి తక్కువగా భద్రాచలంలో ఉన్నారు. కొత్తగా నమోదైన వాళ్లలో ఎక్కువగా రంగారెడ్డి జిల్లా వాళ్లు ఉన్నారు.

**రైతు భరోసా**

- తెలంగాణలో వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా పథకం కింద ఏటా రూ. 12 వేలు ఇవ్వాలని రాష్ట్ర మంత్రిమండలి నిర్ణయించింది. జనవరి 26 నుంచి ఇది అమలు కానుంది. అలాగే భూమిలేని వ్యవసాయ కూలీలకు 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా' పథకం కింద రూ. 12 వేల సాయం అందిస్తారు. రేషన్‌కార్డులు లేని వారికి అదే రోజు నుంచి కొత్త కార్డులు ఇవ్వాలని నిర్ణయించారు.

**కార్పొరేషన్‌గా కొత్తగూడెం**

- కొత్తగూడెం మున్సిపాలిటీని కార్పొరేషన్‌గా మార్చేందుకు, ములుగు పంచాయతీని మున్సిపాలిటీగా చేసేందుకు మంత్రిమండలి అనుమతించింది. 2022 సెప్టెంబర్‌లో రాష్ట్ర శాసనసభ ములుగును పురపాలికగా చేసేందుకు బిల్లును ఆమోదించినా దానికి గవర్నర్ సమ్మతి తెలపలేదు.

**అధునాతన రైల్వే స్టేషన్**




- హైదరాబాద్‌లో చర్లపల్లి రైల్వే స్టేషన్‌ను వర్చువల్ పద్ధతిలో ప్రధాని మోదీ ప్రారంభించారు. చర్లపల్లి టెర్మినల్‌తో సికింద్రాబాద్, హైదరాబాద్, కాచిగూడలపై ఒత్తిడి తగ్గుతుంది. ఇక్కడ ఆధునిక ప్లాట్‌ఫాం, లిఫ్ట్, ఎస్కలేటర్ ఉన్నాయి. ఈ స్టేషన్ విద్యుత్తు అంతా సౌరశక్తితోనే నడుస్తుంది.

**పోలవరం అధ్యయనానికి కమిటీ**

- ఆంధ్రప్రదేశ్‌లో నిర్మిస్తున్న పోలవరం ప్రాజెక్ట్ వల్ల తమపై పడే ప్రభావాన్ని అధ్యయనం చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కమిటీని నియమించనుంది. 2022లో గోదావరికి 27లక్షల క్యూసెక్కుల నీరు రావడంతో భద్రాద్రి ముంపునకు గురైంది. ఈ నేపథ్యంలో అధ్యయనం చేయనున్నారు.

వి. రాజేంద్ర శర్మ
ఫ్యాకల్టీ
9849212411

